సముద్రంలో కలసిపోతున్నది. కాని వాటి నీటిలో నూటికి అయిదువంతునైనను ఉపయోగపడుటలేదు. మా జిల్లాలో చాలా భాగం జమీందారీ ప్రాంతంగా ఉండినవి. జమీందారులు నీటి వనరులు బాగుచేయించడానికి పూనుకొనని కారణంచేత వ్యవసాయదారులు చాలా కష్టపడుతున్నారు. జమీందారీ ప్రాంతాలలో ఉన్న నీటి వసతులు నామమాత్రమైనటువంటివేనని అందరకూ తెలిసినటువంటి విషయమే. రాయలసీమ జిల్లాలవలెనే విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు చాలా వెనుకబడినటువంటి ప్రాంతాలని మనవి చేస్తున్నాను. అక్కడక్కడ ఉన్న చెరువులకుగూడా గత 25, 30 సంవత్సరములుగా ఎటువంటి మరమ్మతులు లేని కారణంచేత పూడిపోయినవి. జమీందారీలను ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకొనిన తరువాత అయినను వీటికి మరమ్మతులు చేయిస్తారని ఆశించాను. ప్రభుత్వంవారు ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఫుడ్ ప్రొడక్షన్ డిపార్టుమెంటువారు సరియైన శ్రద్ధ తీసుకొనుటలేదని మనవి చేస్తున్నాను. ఈ విషయాలను అనేకసార్లు జిల్లా కలెక్టరుగారికికూడా మనవి చేసినాము. అయినను హెచ్చు ప్రయోజనం కన్పించుటలేదు. ప్రభుత్వోద్యోగుల అశ్రద్ధవల్ల అనేక చెరువులక్రింద సాగు జరిగే పరిస్థితులు తప్పిపోతున్నాయని మనవి చేస్తున్నాను. ఒక గ్రామంలో నాలుగువందల ఎకరముల భూమికి నీటిని ఇచ్చే చెరువు చెడిపోయింది. దానికి ఇంతవరకు మరమ్మతులు చేయించలేదు. ఈ సంవత్సరం ఆ చెరువు క్రింద ఉన్న భూమి ఏవిధంగా సాగుచేయాలో అర్థంకావడం లేదు. సకాలంలో నీటి వనరులను బాగు చేయించకపోయినట్లైతే ఆ ఫుడ్ ప్రొడక్షన్ డిపార్టుమెంటు ఉండి ప్రయోజనమేమో ప్రభుత్వంవారు ఆలోచించుచున్నట్లు లేదు. పనులు ఈ విధంగా అమలు జరుపుతూ రైతులు అధికాహారోత్పత్తి చేయాలని సమయాసమయాలు గుర్తించక ప్రసంగాలు చేయడం హాస్యాస్పదమైనటువంటి విషయమని మనవి చేస్తున్నాను. ప్రతి సంవత్సరం మా జిల్లాలో కొన్ని పనులు చేయదలచినట్లు బడ్జెటు అంచనాలను చూపిస్తూ ఉంటారు కాని సంవత్సరాంతాన కనుపించేది ఏమిటి? ఆ పనులు అనేక సందర్భాలలో అసలే తీసుకోబడుటలేదు. ఒకవేళ తీసుకొనబడినా జరిగిన పనులు అతి స్వల్పం. ఈ విధంగా ప్రజలను మభ్యపెట్టడంవల్ల ప్రయోజనమేమో ప్రభుత్వంవారికి తెలియాలి. మా జిల్లాలో ముఖ్యంగా శారదా, వరాహ అనే నదులు ఉన్న వాటిలో కొద్ది పెద్దవి. వాటిపై ఆనకట్ట కట్టినట్లైతే ఎన్నో వేల ఎకరాల భూమిని సాగులోనికి తీసుకొనిరావచ్చు. ముఖ్యంగా శారదానదిపైన అరండేల్ ఆనకట్టి నిర్మించవలసియున్నది. దీనిని గురించి గత ముప్పది సంవత్సరాలుగా ప్రభుత్వంవారికి మనవిచేస్తున్నాను. కాని ఇంతవరకు ఎటువంటి ప్రయోజనం కనుపించుటలేదు. ఈ రిజర్వాయరు కట్టినట్లైతే అనకాపల్లి, ఎలమంచిలి తాలూకాలలో వేలాది ఎకరాల భూమిని సాగులోనికి తీసుకొనిరావచ్చు. ఆహార ధాన్యాల విషయంలో తరుగు జిల్లా అయిన విశాఖపట్నం జిల్లాలోకూడా నీటి వనరులను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఎందుకు హృదయపూర్వకంగా పూనుకొనదో అనేది చాలా విచారకరమైన సంగతి. అదే విధంగా విశాఖపట్నం తాలూకాలో నా నియోజకవర్గంలోని ఒక ప్రాంతంలో ఒక వాగు కొండలమధ్యగా ప్రవహిస్తూంది. ఈ ప్రవాహానికి మూడువైపులా కొండలున్నాయి. ఇక నాల్గవవైపున ఒక గోడకట్టినట్లైతే ఒక రిజర్వాయరు ఏర్పడి దానివల్ల ఎంతో భూమిని సాగులోనికి తీసుకొనిరావచ్చు. ఇటువంటి సౌకర్యాలు ఉన్నప్పటికి ప్రభుత్వం వాటిని వినియోగించదు. మా జిల్లాపట్ల ప్రభుత్వం చూపుతున్న నిరాదరణవల్లనే పదనాల్గు ఎస్టేట్లున్నప్పటికినీ ఒక్కదానికికూడా కాంగ్రెసు పార్టీవారు గెలుచుకొనలేక పోయినారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వంవారు గమనించాలి.

7th July 1952] [Sri M. Veerabhadram]

"ఇక మంచినీటి విషయంలో కూడా ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధ చూపడంలేదు. అనేక గ్రామాలలో మంచి నీళ్లు దొరకక వేసవికాలంలో ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. ప్రభుత్వంవారికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, ఆలకించడం లేదు. ఈ ప్రభుత్వమైనా శ్రద్ధ తీసుకుంటుందని ఆశిద్దాము.

"ఇక భీమునిపట్నం గురించి కొద్దిగా మనవిచేస్తాను. భీమునిపట్నం సముద్ర ప్రాంతాన ఉన్న చిన్న పట్నం. ఇదివరలో ఇచ్చటినుంచి నార ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయబడుతూ ఉండేది. కాని యుద్ధకాలంలో ఈ ఎగుమతి వ్యాపారం విశాఖపట్నానికి తరలించబడింది. అప్పటినుంచి వ్యాపారం ఏమీ లేకపోయినందువల్ల పట్నం చాలావరకూ దెబ్బ తిన్నది. కాబట్టి ఇదివరకటివలెనే ఇచ్చటినుంచి జనపనార ఎగుమతి వ్యాపారానికి ఏర్పాట్లు చేయించవలసినదని కోరుచున్నాను. భీమునిపట్నం మైనర్ పోర్టులో తగిన సౌకర్యాలు కలుగచేస్తేనే కాని ఇది సాధ్యపడదు. ఈ విషయంలో ప్రభుత్వంవారు శ్రద్ధ తీసుకోవలసిందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా భీమునిపట్నం ఆరోగ్య విషయకంగా మంచి ప్రదేశం. కోస్తా ఆంధ్ర జిల్లాలలో ఇది మంచి ఆరోగ్యవంతమైన ప్రదేశమని అందరు ఎరిగి ఉన్నట్టిదే. ఇటువంటి ప్రదేశాన్ని అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం పూనుకోవాలి. అంతేకాకుండా కొన్ని జిల్లా ఆఫీసులను, జిల్లా విద్యాశాఖాధికారి మొదలైనవారి కచ్చేరీలను భీమునిపట్నానికి మార్పించవలసినదని కోరుచున్నాను. ఈ విధంగా భీమునిపట్నంకు కొంత ప్రాధాన్యం కల్పించినట్లైతే ఆరోగ్యవంతమైన ఈ ప్రదేశం అభివృద్ధిపొందటానికి చాలా అవకాశాలున్నాయని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఇక్కడ బిస్కట్ ఫ్యాక్టరీని కట్టుటకు చాలా సౌకర్యాలున్నాయి. ఇటువంటి వ్యాపారసంస్థ నొకదానిని భీమునిపట్నంలో ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ప్రోత్సాహమివ్వవలసిందని కోరుచున్నాను.

"గత అయిదు సంవత్సరాలకాలంలో కాంగ్రెసువారు చాలా అన్యాయాలు చేశారు. అనేక సందర్భాలలో హరిజనులు ఎంతో కాలంనుంచి వ్యవసాయం చేసుకొంటున్న భూములనుండి వారిని బలవంతంగా వెళ్లగొట్టారు. కాంగ్రెసు నాయకులుగా చలామణీ అవుతున్న పెద్దలు కొందరు రైతులను బెదిరించి భూములను లాగుకొన్నారు. దున్నే రైతును భూమినుంచి తొలగించుటకు వారుచేసిన అన్యాయాలు లెక్కకు మించిపోయినాయి. ఈ అన్యాయాల గురించి తహశీల్దారులకు డిప్యూటి కలెక్టర్లకు మనవి చేసుకొన్నా వారేమీ చర్య తీసుకొనుటలేదు. రైతుకే భూమి హక్కు ఉండాలని రైతుకు ప్రభుత్వానికి మధ్య ఇంకెవరు మధ్యవర్తులు ఉండరాదని అనేక పర్యాయాలు కాంగ్రెసువారు తీర్మానాలలోను ప్లాట్‌ఫారాలమీద చెప్పేవారు కాని వారు ఈనాడు చేస్తున్నది దానికి పూర్తిగా విరుద్ధము. జమీందారీ ఏరియాలలో వారు చేస్తున్నవి ఇన్నీ అన్నీ అన్యాయాలు కాదు. ఆయుధాలు చూపించి, ఇతర విధాల దౌర్జన్యంచేసి ఏండ్ల తరబడి దున్నుకొనే భూములనుంచి రైతులను తొలగించివేసినారు. ఈ అన్యాయాలను ఆపుచేయించాలి. కాంగ్రెసు ప్రభుత్వం భూస్వాముల, పెట్టుబడిదారుల ప్రభుత్వంగా మారిపోవడంవల్లనే ఆంధ్ర దేశంలో కాంగ్రెసుసంస్థ నామరూపాలు లేకుండా పోయిందనే విషయం ఈ ప్రభుత్వంవారు గుర్తించుకోవాలి."

"యుద్ధకాలంలో ఏరిరో డ్రోమ్ కట్టుటకుగాను విశాఖపట్నం సమీపమున ఉన్న మర్రిపాలెం అనే గ్రామంలోని ప్రజలనందరను మరొకచోటికి వెళ్లిపొమ్మని అధికారులు ఉత్తరువులు జారీచేశారు. ఆ పేద ప్రజలందరు ఇతర ప్రదేశాలకు పోయి ఇళ్లు కట్టుకున్నారు. ఇప్పుడు వారు కట్టుకున్న ఇండ్లకు అధికారులు లాండు ఎసెస్‌మెంటు వసూలు చేస్తున్నారు. ఈ విధంగా వసూలుచేయడం అన్యాయం. ప్రభుత్వం వారి కోరికమైననే ఆ ప్రజలు తమ ఇండ్లను వదలివెళ్లినారు. కాని వేరు కారణం

లేదు. పిండ్ల తరబడి నివసిస్తున్న ఇండ్లను వదలిపెట్టి వెళ్లటానికి ఎవరూ ఇష్టపడరని తెలుసుకోవాలి. ప్రభుత్వంవారు వాగ్దానం ఉన్నచోట విరివిగా ప్రోమ్ కట్టడలచుట వల్లనే వారు వేరేచోట ఇండ్లు కట్టుకొనవలసివచ్చింది. ఇటువంటివారు ఎంతో శ్రమకోర్చి ఇళ్లుకట్టుకున్నారు. వారిమీద తిరిగి లాండ్ సెస్సు వసూలుచేయడం ధర్మం కాదు. కాబట్టి లాండ్ సెస్సును రద్దు చేయించవలసినదని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

10-45 a.m. "కృషిక్ లోక్ పార్టీనాయకుడు శ్రీ తిమ్మారెడ్డిగారు వారి ఉపన్యాసంలో కమ్యూనిస్టులపై ఎన్నో అభాండాలు వేశారు. కమ్యూనిస్టులు రష్యాదేశంనుంచి డబ్బు తెచ్చుకుంటున్నారని వారు మామీద ఆరోపించారు. అది అసత్యమని మనవి చేస్తున్నాను. ఎన్నికలకు ఒక నెలముందుగానే మేము బయటుపడగలిగాము. కారులను గాని, లారీలనుగాని ప్రచారానికిగాను ఉపయోగించలేక పోయినాము. మేము మా విజంట్లు సైకిళ్లమీద, కాలి నడకను వెళ్లి ప్రచారం చేసుకోనవలసివచ్చిన విషయం ప్రజలకందరకూ తెలిసినటువంటి విషయమే. కాని కె.యల్.పి. వారు ఈ నాడు వారి స్వంత పనులకొరకై ఉపయోగించుకుంటున్న కారు ఎక్కడినుంచి వచ్చినదనే విషయం వారికి తెలియనటువంటిది కాదు. ఈ విషయంలో ఎవరికైనా సందేహం కనుక ఉన్నట్లైతే వారు సింధియా కంపెనీ కార్మికులను అడిగితే వారు చెబుతారు. తిమ్మారెడ్డిగారు వారి పార్టీవారు అనుసరించే విధానాలను, పద్ధతులను ఇతరులపై ఆరోపించడం అన్యాయమని తెలుసుకోవలగోర్తాను. కమ్యూనిస్టు పార్టీని నిందించడమే వారు పనిగా పెట్టుకొని నిజానిజాలతో సంబంధంలేకుండా అభాండాలు వేయడం రాజనీతిజ్ఞత కాదని వారు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిదని మనవిచేస్తున్నాను. వారు ప్రజలకు ఎన్నికలలో ఏ మాటలు చెప్పి వారిని మభ్యపెట్టారో ఆ మాటలు గుర్తుంచుకోవాలనే కాని, స్వప్రయోజనాలనే మనస్సులో ఉంచుకొని లేనిదానికి, వున్నదానికి కమ్యూనిస్టులపై ఆరోపణలుచేసి కాంగ్రెసువారికి మద్దత్తు ఇవ్వడమే పనిగా పెట్టుకోవద్దని, దానివల్ల వారు తిరిగి ప్రజల మన్నలను పొందజాలరని మనవిచేస్తున్నాను.

"పైన చెప్పిన కారణాలచేత ఈ బడ్జెటు భూస్వాముల బడ్జెటు అని, పెట్టుబడిదారుల బడ్జెటు అని పేదవారిపై పన్నుభారాన్ని హెచ్చుచేసే బడ్జెటు అని చెప్పి దీనిని వ్యతిరేకిస్తున్నాను."

* **Sri B. KRISHNAMURTHI RAO**:—"సభాధ్యక్షా, ఈనాడు ప్రభుత్వం వారివల్ల ప్రతిపాదించబడ్డ బడ్జెటు ప్రతిపాదనలు 1952వ సంవత్సరం నుంచి 1953వ సంవత్సరం వరకూ ప్రతిపాదించబడ్డాయి. ఈ బడ్జెటు ప్రతిపాదనలను నేను బలపరుస్తూ కొన్ని సవరణలను, సలహాలను ప్రభుత్వానికి ఇవ్వదలచుకొన్నాను. ఈనాడు ప్రభుత్వం యొక్క ఆర్థికపరిస్థితి ఎలా వున్నదీ, ఆదాయం ఎంతవస్తున్నదీ, ఎంత ఖర్చుపెట్టవలసిన అవసరమున్నదీ, కనీసము ఎంతమాత్రము ఖర్చు తగ్గించుకోవచ్చునో, ఈనాడు ప్రభుత్వాభిప్రాయం మేరకు వ్యతిరేకములేకుండా పరిపాలనలో విమర్శించబడకుండా ప్రజలకు కావలసినటువంటి కనీసపు సౌఖర్యాలు నెరవేర్చటానికి ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎంతమాత్రము పన్నుల భారం వేయవచ్చును, అనేటటువంటి దృక్పథంతోనూ, దూరదృష్టితోనూ మూడున్నరకోటి రూపాయలు లోటు పడ్డటువంటి బడ్జెటును పూర్తిచేయడానికి ఈ సంవత్సరం మూడురకాలుగా ప్రజలపైన పన్నులభారం వేయబడవలసివచ్చినది. అయితే ప్రతిపక్షవర్గం వారిలో ఈనాడు యీ పన్నులభారం విషయంలో కొంత భారాన్ని పెద్దపెద్ద భూస్వాములు, మహారాజులు, జమీందారులమీద రైతు అనేటటువంటి దృక్పథంతో ఏల వేయగూడదని విమర్శిస్తున్నారు. అయితే ప్రభుత్వానికి రైతే వెన్నెముకవంటి వాడు గనుక యాభై రూపాయలకు తక్కువ శిస్తు

7th July 1952] [Sri B. Krishnamurthi Rao]

కట్టేటటువంటి భూస్వాములమీద ఈ పన్నుభారం ఎక్కువగా వేయుట అన్యాయమని విమర్శించే సభ్యులు అనేకమంది ఉన్నారు. ఒక ఉదాహరణ చెబుతున్నాను : నేను చిత్తూరు జిల్లా అనగా రాయలసీమలో ఒక వెనుకబడిన జిల్లానుండి ఎన్నుకోబడివచ్చాను. రాయలసీమలో రెండువందల యకరాల మెట్టభూమి, ముప్పై, నలభై యకరాలు మాగాణి భూమి కలిగివుంటే సాధారణంగా కొన్ని వేల రూపాయల అయివజు వస్తుంది. దక్షిణ దేశంలోగాని లేక డెల్టా ప్రాంతంలోగాని అయిదు యకరాలలోపు కలిగి యున్నవారు యాభై రూపాయలు శిస్తు చెల్లించవలసివస్తుంది. రెండు మూడు ఎకరాలుగల వారు ప్రభుత్వానికి ఈనాడు అదనపు శిస్తు చెల్లించడం మాత్రం కష్టం. యాభై రూపాయలకు పైబడి నూరు రూపాయలవరకు శిస్తుపైన సర్‌చార్జి వేయడం మంచిదని నా యభిప్రాయం.

“మరొక విషయం చెబుతాను. ఈనాడు ప్రభుత్వం భూమి అభివృద్ధి పన్ను (betterment tax) వేయనున్నారు. ఈ అదనపు బెటర్‌మెంటు టాక్సు ఎవరికి? ప్రభుత్వం ఈ డబ్బుతో ప్రభుత్వ క్రింద ఉన్నటువంటి వ్యవసాయాభివృద్ధి సంఘాలద్వారా ఏ ఏ జిల్లాలలో వారు అభివృద్ధి పొందుతున్నారో ఆ జిల్లాలలో మాత్రమే ఈ అభివృద్ధి పన్ను వేయాలి? ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ఉన్నటువంటి జమీందారీలకు భూమి అభివృద్ధిపన్ను వేయకూడదు. ప్రభుత్వ సౌకర్యాలు ఉండే ప్రాంతములలో ఈ అభివృద్ధిపన్ను వసూలుచేసినా పరవా లేదు. ముఖ్యంగా జమీందారీ ప్రాంతములు వెనుకబడ్డ ప్రాంతములు ఇప్పుడు ఈ జమీందారీల విలువ రద్దు అయింది రైతువారీ ప్రాంతంగా ఈ జమీందారీ ప్రాంతం మార్చేవరకూ ప్రభుత్వానికి ఇందుకుగాను ఒక ప్రత్యేక సిబ్బంది ఏర్పడేటంతవరకూ ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి రైతులకు ప్రభుత్వం ద్వారా విశిధమైనటువంటి పని కలుగలేదు ముఖ్యంగా ఈనాడు మా చిత్తూరు జిల్లాలో ఉన్న భూమి జమీందారీ ప్రాంతాలే. ఇప్పటికి కొన్ని జమీందారీలు రద్దు అయినాయి. కొన్ని ఇంకా రద్దుకాలేదు. మా జిల్లాలో జమీందారీ ప్రాంతమైన పుంగనూరు జమీందారీ అభివృద్ధిలోనికి రాలేదు ఇట్టి జమీందారీ ప్రాంతాలకు మాత్రం అభివృద్ధిపన్ను వేయకుండా ఈనాడు ఎక్కువగా అభివృద్ధిలోనికి వచ్చినటువంటి రైతువారీ ప్రాంతాలపైననే శిస్తు వేయడం మంచిది.

“బస్సు ప్రయాణీకుల విషయములో వేలాది మంది ప్రయాణంచేస్తున్నారు. జమీందారులు, మహారాజులు, ధనవంతులు కార్లువున్నవారు సాధారణముగా బస్సులలో ప్రయాణం చేయరు. సామాన్య మధ్య తరగతివారు, ప్రయాణంచేస్తూవుంటారు. ముఖ్యంగా సామాన్యప్రజలు, కార్మిక తరగతులవారు, కోర్టువ్యవహారాలు వగైరా పనులకు అవసరంగా వెళ్లవలసి వచ్చినప్పుడు బస్సులలోనే ప్రయాణంచేస్తారు. సామాన్యమైన మధ్య తరగతి వాళ్లందరికి ఎక్కువగా కోర్టు వ్యవహారాలకే కాకుండా, ఇతర అర్జంటు పనులకుకూడా బస్సులలో ఒక పట్టణమునుంచి మరొక పట్టణమునకు ప్రయాణంచేస్తారు.

“మరొక విషయం యేమిటంటే ఈ డబ్బును సక్రమంగా వసూలుచేయడమనేది గవర్నమెంటుది ఒక పెద్ద సమస్య. ఈ చార్జి సక్రమంగా వసూలుచేసి ఓవర్‌లోడ్ చార్జీలు ప్యాసింజర్ల మీద ఎక్కువ వేయికుండా చేయాలి. ఈ రోజులలో బస్సులలో చాలామటుకు ఓవర్‌లోడ్‌తో ప్రయాణం చేస్తూవుంటారు. ఈ ఓవర్‌లోడ్ గూడా ఒకనాడు ఉంటుంది, ఇంకొకనాడు ఉండదు. ఓవర్‌లోడ్ లేనిరోజున బస్సు ఓనర్లు ఓవర్‌లోడ్ చార్జీలు కట్టడానికి సమ్మతిస్తారని నేను అనుకోను. ముప్పై సీట్ల కెపాసిటీగల బస్సులో సాధారణముగా అరవై మందివరకూ ప్యాసింజర్లను ఎక్కించుకొని ప్రయాణం చేయు రోజులుగూడా ఉన్నవి. అయితే ఓవర్‌లోడ్ వుంటే పోలీసు వారు పట్టుకొని

కేసులు పెట్టడమే కాకుండా బస్సు పర్మిట్లు కూడా రద్దు అగును. కనుక ఈ ఓవర్‌లోడ్ చార్జీలు ప్రభుత్వం అక్రమంగా వసూలుచేస్తున్నారు అనే ఆందోళన ప్రజలలో కలుగకుండా ప్రభుత్వం బస్సు ఓనర్ల వసూలు చేయవలసిందిగా చేస్తే ఈ టాక్సు సక్రమంగా వసూలు చేయలేము. దీనికి మరొక ప్రత్యేక సిబ్బంది వేయవలసివస్తుంది. గనుక ఈ సిబ్బంది ఖర్చులు ప్రభుత్వానికి పెరుగుతుంది గనుక ఈ అదనపు చార్జీ ప్యాసింజర్ల మీద వేయనక్కరలేదు.

"ఇక మద్యపాననిషేధం విషయంలో నేనొక సలహా చెప్పదలచుకొన్నాను. ఇక ప్రభుత్వ ప్రతిపాదనలలో ఈ త్రాగుడుకు అలవాటుపడినవారు అందరూ తిరిగి ఈ మద్యపాన నిషేధం తీసివేసి మరల మద్యపానం మామూలు ప్రకారం పెట్టమని కోరుతున్నారు. ఈ విషయములో నేనొకమాట చెప్పదలచుకొన్నాను. మద్యపాననిషేధ చట్టం రాక ముందు కూలినాలి చేసుకొని జీవించే ప్రతిమనుష్యుడు సాధారణముగా త్రాగుడుకు అలవాటుపడియుండెడివాడు. అతడు దినమునకు నాలుగు అణాలు సంపాదించినప్పుడు మూడు అణాలవరకూ త్రాగుడుకు ఖర్చుపెట్టి ఇంటికి ఒక అణా మాత్రం కుటుంబ పోషణకు తీసుకొని వెళ్లగా కుటుంబపోషణ కష్టసాధ్యముగా ఉండెడిది. ఈ మద్యపాన నిషేధ చట్టము అమలులోనికి వచ్చినతరువాత అతనికి సంపాదించుకున్న నాలుగు అణాలు మిగులుతున్నవి. ఈ త్రాగుడుకు అలవాటుపడినందువల్ల, ఇప్పుడు ప్రతి ఇంట్లోను పిల్లాజెల్లాకూడా అలవాటు చేసుకున్నారు. ఇదికాకుండా హెచ్చుధరకు రహస్యముగా అమ్ముచూ వ్యాపారవృత్తిలోకి తెచ్చినారు. ఈ దినములలో ధనికవర్గం వారు ఈ సారాయిని రహస్యంగా కాయించి, అమ్మించి డబ్బు గడించుచున్నారు. అందువలననే ఈ ధనికులే మరల ఈ చట్టమును తీసివేయమని కోరుచున్నారు ఈ చట్టమును తీసివేయుట ధనికవర్గమును పోషించుటకేనని నా అభిప్రాయము. ఈ విషయములో ప్రభుత్వంవారు ఈ పేద కుటుంబాల సలహా తీసుకొనుట మంచిదని నా సలహా. ఈ రాజాజీ ప్రభుత్వంక్రింద ఏ మనుష్యుడైనను పేదవాడుగాని, ధనికుడుగాని బహిరంగంగా త్రాగుట సాహసింపరు. రాజాజీ ప్రభుత్వమును కూలద్రోయుటకు కమ్యూనిస్టులు ప్రయత్నపడుతున్నారు. ఈ మద్యపాననిషేధమును పూర్తిగా అమలు జరుపవలెనని సలహా యిచ్చుచున్నారు ఈ చట్టమును రద్దుపరచుట గాంధి సిద్ధాంతములకు వ్యతిరేకము. గనుక రాజాజీ ప్రభుత్వంగాని, మరే ప్రభుత్వంగాని ఈ మద్యపాననిషేధము ముఖ్యంగా పేద కుటుంబాలకు ఎక్కువగా సానుభూతిగా నున్నదిగనుక ఈ నిషేధ చట్టము అమలులో నుంచుదురని నేను విశ్వసిస్తున్నాను.

"ఇక ఆంధ్రరాష్ట్రం విషయములో రాయలసీమవారు ఆంధ్రరాష్ట్రానికి సుముఖులు గానే యున్నారు. ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రమణ్యంగారు మదరాసు రాష్ట్రం అరవలకు చెందినదనిన్నీ, ఆంధ్ర రాష్ట్రములో మదరాసు చేర్చగూడదని చెప్పియున్నారు. ఈ విషయములో మదరాసు నగరము అరవలు, కన్నడులు, ఆంధ్రులు, ఇంకా ఇతర కమ్యూనిటీవార్లవల్ల అనాదినుండి improve చేయబడియున్నది. అయిననూ ఈ నగరము అరవలకు ఒక్కరికే చెందదనిన్నీ ముఖ్యంగా ఆంధ్రులే ఎక్కువమంది ఈ నగరమును వృద్ధిలోకి తెచ్చినారనిన్నీ నేను గట్టిగా చెప్పగలను. శ్రీ సుబ్రహ్మణ్యంగారు మద్రాసు నగరము ఆంధ్రులకు చెందదు అని చెప్పుట సబబుగాదు. మదరాసు లేని ఆంధ్ర రాష్ట్రము ఏర్పరచుటకు మా రాయలసీమ ప్రజలు ఎంతమాత్రము సమ్మతింపరని నేను గట్టిగా చెప్పుచున్నాను.

"రాయలసీమను సర్వతోముఖంగా అభివృద్ధిపరచడం ఎంతో అవసరం. ఏటేట క్షామానికి గురిఅవుతున్న రాయలసీమ ప్రజలను రక్షించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లయితే హృదయపూర్వకంగా రాయలసీమ డెవలప్‌మెంటు కమిటీవారు సమర్పిం

7th July 1952] [Sri B. Krishnamurthi Rao]

చిన రిపోర్టులో సూచనలను అమలుజరుపాలి. ఏదో Development Board న్ను వేశామనేదానితోనే సంతృప్తిపడక ఆ బోర్డుచేసిన సూచనలను వెంటనే అమలుజరుపటానికి ఈ ప్రభుత్వం కృషిచేయాలని మనవిచేయుచున్నాను.

"మా చిత్తూరు జిల్లాకు ఎవ్విధమైనటువంటి స్థానంలేకుండా ఒక కార్యక్రమమును గూడా ప్రభుత్వం ప్రారంభించియుండలేదు. 1952-53 వ సంవత్సరానికి పూర్వపు బడ్జెటులలో అధికాహారోత్పత్తికిగాను రాష్ట్రములో కోట్లకొలది రూపాయలు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడింది. లాభాన్ని పొందనటువంటి జిల్లాలకు ఈ బడ్జెటులో కూడా కొన్ని లక్షలరూపాయలు కేటాయించినను, అందులో మా చిత్తూరు జిల్లాకు మాత్రం 19 లక్షల రూపాయలు కేటాయించబడియున్నది. ఈ జిల్లాలో ఏ స్కీము లేకుండాయున్నది. కాబట్టి అధికాహారోత్పత్తి స్కీము ఈ జిల్లాలో ప్రోత్సహింపగలందులకు కోరుచున్నాను

"రెండవది ఇరిగేషన్ స్కీము విషయములో నేను ఒక మాట చెప్పదలచాను. 1952-53 వ సంవత్సరపు బడ్జెటులో ఇరిగేషన్ స్కీముక్రింద వ్యవసాయమునకుగాను ఒక లక్ష రూపాయలుమాత్రమే ఇచ్చారంటే ఈ విషయములో చాలా విచారించవదగిన విషయము. ఈ జిల్లాలో సాగుకు పనికివచ్చే భూమి చాలావున్నది గనుక ఈ ఇరిగేషన్ స్కీమును ప్రభుత్వమువారు ప్రోత్సహించుచురని విశ్వసిస్తున్నాను.

"ఇవి ముఖ్యంగా జమీందారి రద్దు విధానంగురించి కొంత అభివృద్ధికి తీసుకొనిరావలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వానగరానికి దగ్గరగా వున్న రైతులు ఈనాడు సౌకర్యాలు కావలెనంటారు. గ్రామాలలో నీటికికాని, వ్యవసాయానికిగాని సౌకర్యాలు లేక రైతులు అనేక బాధలుపడుచున్నారు. ఈ జిల్లాలో జి.యం.ఎఫ్. స్కీముకూడా సక్రమంగా పనిజరగడంలేదు. ఇందుకుగాను స్పెషల్‌గా ఒక ఇంజనీరింగు శాఖనువేసి ఈ స్కీమును అభివృద్ధిలోకి తీసుకురావలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ జిల్లాలో వ్యవసాయ సౌకర్యాలులేనందున, కొరతజిల్లాగా ప్రభుత్వం తెల్పినది. ఈ జిల్లాలో ఇరిగేషన్ సౌకర్యాలుచేయించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాను. ఇంతవరకుగూడా జమీందారీలు స్వాధీనం చేసుకోబడకుండా ఉన్నవి. వాటిని అన్నిటిని స్వాధీనంచేసుకొని ప్రభుత్వం సక్రమమైన పద్ధతులలో వ్యవసాయ సౌకర్యాలు చేయించినయెడల ఈ జిల్లా చాలా ప్రాముఖ్యతకు తీసుకురావచ్చును. ఇప్పటికి ఇరవై ముప్పై సంవత్సరాలనుండి జమీందారి భూములు ఆక్రమించుకొని అక్రమంగా రైతులు అనుభవిస్తున్నారు. ప్రభుత్వం సరియైన విచారణచేయించి ఈ అక్రమ పట్టాలను రద్దుచేయించి జిల్లాలో బీదప్రజలకును, హరిజనులకును ఇవ్వవలెనని కోరుచున్నాను. ఈనాడు పుంగనూరు తాలూకాలో కొందరు రైతులు అక్రమ పట్టాలుకలిగించుకొని భూములను స్వాధీనములో ఉంచుకున్నారు. ఇటువంటివి ఈ పుంగనూరు జమీందారీలోనేగాక బంగారుపాలెం కాళహస్తి జమీందారికి సంబంధించిన గ్రామాలలో గూడా ఉన్నవి. పట్టాలన్నియు రద్దుచేయించవలసిన అవసరమున్నది. కాబట్టి జమీందారీ ప్రాంతాలలో పట్టాలు ఇచ్చేవిషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఒక విధానాన్ని అనుసరించి జమీందారీ రద్దుచట్టాలను సమగ్రంగా పరిశీలించి ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా కొన్నిమార్పులతో సంస్కరించుటకు చాలా అవసరమని ప్రభుత్వంవారికి మనవి చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను."

*SRI K. RAMIAH CHOUDARY :—" అధ్యక్షా, ప్రస్తుతము గౌరవనీయులైన ఆర్థికశాఖామాత్యులైనటువంటి శ్రీ సుబ్రహ్మణ్యంగారు 1952-53 వ సంవత్సరపు బడ్జెటును ప్రవేశపెట్టుతూ, ఈ బడ్జెటు కరువుసమయంలో తయారుచేసినటువంటి 11 a.m.

దనియు అందువలననే ఈ బడ్జెటులో లోటువచ్చిందనియు, కనుక ఇది కేవలం కరువు బడ్జెటుఅనియూ చెప్పినారు. ఈ మాటను అందరు ఒప్పుకొనవలసిందే. కాని మన రాష్ట్రంలో ఇటువంటి కరువుకాటకాలు ఇకముందు రాకుండా వాటి నివారణకు ఏలాంటి ఏర్పాట్లు ఈ బడ్జెటులో చూపకపోవడం చాలా శోచనీయంగాఉంది. ముఖ్యంగా మా ఆంధ్రజిల్లాలలో పరిస్థితులను గమనించినట్లయితే, ముఖ్యంగా రాయలసీమ మరియు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలలో, గత 5 సంవత్సరములుగా వర్షములేనందున, పంటలు పండక, అచ్చట ప్రజలకు తిండిలేక, కొన్నిచోట్ల త్రాగుటకు నీరుకూడాలేకుండా నానావస్థలు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో బడ్జెటును తయారుచేసేటప్పుడు, ఈ ప్రజల అవస్థలు గమనించి ఈ కరువుకాటకాలు ఇకముందైన రాకుండా, వారికి నీటి సదుపాయాలు కలుగజేసి శాశ్వతకరువు నివారణకు ఏర్పాట్లు ఈ బడ్జెటులో చేయకపోవడం మాకు చాలా శోచనీయంగా ఉంది.

“ఇప్పుడు రాయలసీమలో క్షామదేవత తాండవమాడుతున్నది. ప్రజలు, రైతాంగమంతా తినుటకు తిండి, కొన్నిచోట్ల త్రాగుటకు నీరుకూడాలేకుండా ప్రాణాలు చేత బట్టుకొని అన్నమో రామచంద్రా అనే నినాదాలతో గ్రామాలు వదలిపెట్టి వలసపోతున్న సమయంలో ఈ బడ్జెటును తయారుచేశారు. కాని ఇటువంటి కరువుకాటకాలకు మరల అవకాశంలేకుండా వాటిని ఎదుర్కొనడానికి ఈ బడ్జెట్‌లో ఏ సదుపాయాలు చూపకపోవడమనేది చాలా విచారకరంగాఉంది. దీని దృక్పథంచూస్తే ముందునుంచి కూడా ప్రభుత్వము ఆంధ్రులను సవతితల్లి బిడ్డల్లాగా చూస్తున్నట్లున్నది. ఏ విషయములో తీసుకొన్నప్పటికిని, వ్యవసాయము, విద్య, వైద్యము మొదలైన అన్ని విషయాలల్లోనూ ఆంధ్రులను చిన్న చూపుతోటి చూస్తూ, ఈ బడ్జెటును తయారుచేశారని తెలుసుకోకతప్పదు. ముఖ్యంగా రైతులు దేశానికి వెన్నెముక, పల్లెసీమలు పట్టుగొమ్మ అయియున్నవి. రైతులు ఏదో కాంగ్రెసు ప్రభుత్వములో బాగుపడతామని చెప్పి ఆశతో ఉండగా అటువంటివారి ఆశలన్నీ ఈరోజు నిరాశలైనాయి. అంతేకాకుండా గత 5 సంవత్సరముల కాంగ్రెసు ప్రభుత్వములో, కరువుకాటకాలకు గురి అయినటువంటి, పల్లెసీమలో నివసిస్తున్నటువంటి రైతాంగంపైన వీరు అనేకరకాల పన్నులు భారము వేసి ఆడబ్బుతో పట్టణాలను పోషించడానికి కృషిచేస్తున్నట్లు కన్పడుచున్నది. ఎక్కడ చూచిన రైతులు, మెట్ట తాలూకాలలో రైతులు కానివ్వండి, పల్లపు ప్రదేశాలలో రైతులు కానివ్వండి, అయిదు సంవత్సరములనుంచి వర్షాలు లేనందువలన పంటలు పండక చాలా దెబ్బతినవలసివచ్చింది. అటువంటివారిపైన ఇంకా పన్నులువేసి వారిని కష్టపెడుతున్నారంటే, ఈ పట్టణవాసులను ఈ పట్టణాలను పోషించడానికే ప్రభుత్వము సమాయత్తపడుతున్నదని తెలుసుకోకతప్పదు. ముఖ్యంగా, ఆంధ్రులస్థితిగతులను గుర్తించక పోవడం, వారికోర్కెలను మన్నించకపోవడం అనేది ఆంధ్రులకు నిజంగా అవమానకరమైనటువంటి విషయం. మీదు మిక్కిలి ఆంధ్రుల చిరకాల వాంఛ అయినటువంటి నందికొండ ప్రాజెక్టును ఈ బడ్జెటులో సూచింపక, దాదాపు పదికోట్ల రూపాయలు ఖర్చుపెట్టి క్రిష్ణా-పెన్నారు ప్రాజెక్టు బడ్జెటులో కేటాయించుట చాలా శోచనీయము. ఇటువంటి శోచనీయమైన విషయాలు ఒక ఆంధ్రనుగురించే కాకుండా, పన్నుల భారముతో కూలీలను రైతాంగాన్ని క్రుంగదీసేటటువంటి అనేకవిషయాలు ఈ బడ్జెటులో చేర్చినట్లు కన్పడుచున్నది. బడ్జెటులో లోటువచ్చిందని ఇదివరకే బాధపడుతూ ఉన్నటువంటి మెట్టప్రాంతాల వ్యవసాయులపైన, బీదరైతాంగంపైన మరల పన్నులువేసి బడ్జెటులోటును సవరించ పూనుకొన్నారు. దీనికి కారణంగా, ప్రజావసరాలను మనస్సులో పెట్టుకొని వాటిని తీర్చడానికి, ఈ విధంగా బడ్జెటును తయారుచేయవలసివచ్చిందని చెప్పుతున్నారు. ఇదంతాచూస్తే, బడ్జెటును పరిశీలించి తయారుచేసేటప్పుడు,

7th July 1952] [Sri K. Ramiah Choudary]

ఇందులో రైతులయొక్క కష్టసుఖాలు తెలిసినటువంటి రైతుల ప్రతినిధి ఎవరులేరని తెలుస్తున్నది. వారికిబదులు, ఏ న్యాయవాదులో, లేక డాక్టర్ల వృత్తిలో ఉన్నవారో లేక పెద్దపెద్ద భూస్వాములో కోటీశ్వరులో ప్రభుత్వాన్ని హస్తగతంచేసికొనిన కారణం చేత ఈనాడు రైతు దెబ్బతినవలసిన పరిస్థితి ఏర్పడినది. ప్రజలకు, ఆరోగ్యమైనతిండి, గుడ్డ, యిల్లు, ఆరోగ్యవసతులు మొదలగు ప్రాథమికఅవసరాలు, ఉన్నత సంస్కృతి అవసరమనిచెప్పి నెహ్రూ అన్నారు. కాని ఈ బడ్జెటులో ప్రజలకు, తిండి, బట్ట, యిల్లు కలుగజేసే వసతులేవి కన్పడవని తెలుసుకోకతప్పదు. ఇదంతాచూస్తే, ఈ కాంగ్రెసు ప్రభుత్వము కేవలము, ఆనాటి బ్రిటిష్ పరిపాలకుల విధానాన్నే ఇంకా కూడా అట్టేసాగిస్తూ, అదేపద్ధతిని ఈరోజుకూడా ప్రభుత్వము అట్టిపెట్టి రైతులపైన మధ్య తరగతి ప్రజానీకంపైన, కూలీలపైన దెబ్బకొట్టడానికి ప్రయత్నిస్తున్నది. ఇదేవిషయాన్ని, తిరుపతిలో కల్లూరు చంద్రమౌళిగారు ఒకసారి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యము వచ్చినాకూడా బానిస పద్ధతి పోలేదు అని చెప్పారు. ఇది 'ఆంధ్రపత్రిక'లో ప్రచురింపబడినది. ఈ బానిస పద్ధతి పోనంతవరకు. మధ్యతరగతి ప్రజలకు, కూలీలకు, కార్మికులకు, వారి ఆర్థిక పరిస్థితిని అభివృద్ధిపరచి వారి సుఖజీవనమునకు దోహదము చేయనంతవరకు, ఏ ప్రభుత్వమైనా ప్రజల మన్ననను పొందలేదు. అటువంటి ప్రభుత్వము క్రమముగా పతనముకాక తప్పదు. ఇప్పుడు బెటర్మెంటుటాక్సు అనిచెప్పి రైతులపైన ముఖ్యముగా మెట్టప్రాంతాలలోని ప్రజానీకంపైన వేయతలపెట్టారు. దీనికి కారణం ఏమి చెప్పుతున్నారంటే, మీకు ప్రాజెక్టులు కట్టిస్తాము, నీటి సదుపాయాలు చేస్తాము అని చెప్పుతున్నారు. కాని, గత 5 సంవత్సరములనుంచి వర్షము లేనందువల్ల మెట్ట తాలూకాలలో రైతాంగము విపరీత కష్టనష్టములకు గురి అయి, అనేకమంది రైతులు వ్యవసాయాన్ని మానుకొని, ఇప్పుడు ఏ బర్మాలోనో లేకపోతే ఈ మదరాసు పట్టణములోనో రిక్షలాగుతూనో, లేక మరే నీచవృత్తులు చేస్తూనో జీవితము గడుపుతున్నారు. కనుక ఇదే విధానాన్ని ప్రభుత్వము ప్రతిసంవత్సరము అనుసరించినట్లైతే కొద్ది కాలములోనే దేశములో రైతులేలేకుండాపోయే పరిస్థితి ఏర్పడుతుంది. రైతాంగము ఈమాదిరి అవస్థపడుతున్న సమయంలో భూములపైన ముఖ్యముగా మెట్టభూములపైన బెటర్మెంటు టాక్సు వేస్తున్నారంటే చాలా ఘోరంగాఉంటుంది. రైతులు వారిమామూలువ్యవసాయానికే ఎక్కువగా ఖర్చుచేయవలసియుంటుంది. ఎద్దులు కొనవలసివస్తే వెయ్యి రూపాయలు పెట్టవలసి ఉంటుంది. ఒక ఆవు కొనవలసివస్తే సుమారు నూరు రూపాయలు పెట్టవలసిఉంటుంది. ఐయిదు సంవత్సరములనుంచి వర్షములేని కారణంచేత వస్తువుల ధరలు పెరిగి రైతులు ఇవి భరించలేక విముఖము చెంది పల్లెలను వదలుకొని పట్టణాలకు పోతున్నటువంటి సమయములో వారికి కావలసిన సౌకర్యములు కలుగజేసేందుకు ప్రయత్నం చేయుటకు బదులు మరల వారిపైన బెటర్మెంటు టాక్సు అని చెప్పి క్రొత్తపన్నులు వేయడం చాలా విచారకరమైన విషయం. ఈ పన్నుల విధానము రైతును వ్యవసాయములో చాలా నిరుత్సాహ పరుస్తున్నదని చెప్పకతప్పదు. ఇట్లు అందరి రైతులపైన ఈ పన్నులు విధించుటకు బదులు ఏ రైతాంగమైతే ముందుకువచ్చి మాకు ఫలానాప్రాజెక్టులు కట్టించండి, ఫలానా ఆనకట్టలు కట్టించండి అని అడుగుతుందో ఆ రైతులపైననే ఈ పన్నులు వేసి వారినుంచి ఈ బెటర్మెంటు టాక్సు వసూలుచేస్తే చాలా బాగుంటుందని ప్రభుత్వము తెలుసుకోవడము అవసరము.

"ఇంకా సర్‌చార్జీలు వేయదలచారు. వీటివల్ల మెట్ట తాలుకా రైతాంగమంతా చాలా దెబ్బతింటుంది. ఇప్పటికే పది ఎకరాలు, ఇరువై ఎకరాలు మొదలుకొని నూరు ఎకరాలుగల రైతులుగూడా పంటలేక కుటుంబాలు పోషించలేక భూములను

వదలుకొని పోయే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి సమయములో ఈ సర్‌చార్జీలు వేసినట్లయిన మెట్ట తాలూకాలోని రైతాంగమంతా కేవలము వ్యవసాయాన్ని బొత్తిగా మానుకొని ఇతర వృత్తులకు పోవడానికే దోహదము చేస్తున్నదని ప్రభుత్వము తెలుసుకోవలసియున్నది. కనుక ప్రభుత్వము రైతుల కష్టాలను గమనించి ఈ సర్‌చార్జీలను మెట్ట ప్రాంతాల రైతులపైన గాక డెల్టా ప్రాంతాలలోని భూస్వాములపైన వేయడము మంచిదని మనవిచేస్తున్నాను.

“తరువాత బస్సుచార్జీల విషయములో, మైలుకు ఒక పైసా వంతున బస్సుచార్జి ఎక్కువచేసినారు. అందులోను పల్లెలకు, మద్రాసు పట్టణమునకు వ్యత్యాసము చూపారు. ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా, ఈ బస్సుచార్జి రేటు హెచ్చింపు మద్రాసు సిటీలోని బస్సులకు వర్తించదని చెప్పారు. ఈ భేదము ఎందుకు చూపారో నాకు అర్థం కావడంలేదు. నిజంగా ఈ పట్టణములో తిరిగేవాళ్లంతా వి ఎం.ఎల్.ఎ.లో లేక వ్యాపారస్థులో, కోటీశ్వరులో లేక మద్రాసు చూడడానికై వచ్చి ఇష్టానుసారము ద్రవ్యము వెచ్చించునటువంటివారో అయివుంటారు. ఇటువంటి ధనవంతులపై ఈ బస్సు రేటు హెచ్చింపు వర్తించుటకు బదులు కేవలము పల్లెప్రాంతాలలోని బీద ప్రజానీకానికే వర్తించునట్లు చేయడంలో ఏమి న్యాయమున్నదో ఆలోచించుకోవచ్చు. ఆంధ్రప్రాంతములోనే కాదు మద్రాసు రాష్ట్రములో ఎక్కడనైనాసరే ఈ పన్నుల విధానాన్ని గురించి పల్లెలోని మధ్యతరగతి ప్రజానీకము, కూలీలు ఏమంటున్నారో తెలుసునా? మీ ప్రభుత్వమువద్దు, మీ పన్నులువద్దు. కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చినప్పటి నుండి మాకేమి సహాయము చేయలేకపోయిన, పన్నులు మాత్రము లెక్కలేకుండా విధిస్తూఉంది. ముందున్న ఆ తెల్లదొరలే తిరిగి రానివ్వండి. మేము చల్లగా బ్రతుకుతాము అని అంటున్నారు. కనుక ఇటువంటి విధానాన్ని ప్రభుత్వము మార్చుకొని బీద ప్రజానీకముపైన పన్నుల భారము వేయకుండా చూడవలసిన అవసరమున్నది. సాధారణంగా బస్సు యజమానులు—1, 2 బస్సులున్నవారైనా సరే బాగా సంపాదించి కోటీశ్వరులుగా ఉంటారు. కనుక, ఈ ఆదాయాన్ని వారిదగ్గరనుండి రాబట్టితే బాగుంటుంది గాని బీద ప్రయాణికులనుండి వసూలు చేయకూడదు. కనుక ఇదివరకు ఉన్న బస్సుచార్జి రేటునే ఉంచవలెనని కోరుతున్నాను.

“ఇంక మా నెల్లూరు జిల్లాగురించి కొంత మనవిచేస్తున్నాను. ఈ జిల్లాలో కరువు ప్రాంతాలలో దాదాపు పదివేల కుటుంబాలు జీవనార్థమై ఇతర ప్రదేశాలకు వలసపోయారని ప్రభుత్వమునకు తెలిసినదే. ముఖ్యంగా, ఉదయగిరి, కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలు కరువుకు చాలా గురిఅయి అనేకమంది ప్రజలు వలసపోవలసివచ్చింది. ఈ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఎంతో ప్రయత్నము చేశాము. ఫామిన్ కమీషనరుకు కూడా తెలుపుకొన్నాము. కాని ఆ కరువు నివారణకుగాను ప్రభుత్వము సరియైనటువంటి చర్యలు ఏవి తీసుకోలేదు. అక్కడక్కడ ఏవో కొన్ని గంజి కేంద్రాలు నామమాత్రముగా పెట్టినారు. ఆ గంజి కేంద్రాలలో వేసే గంజికూడా ఆరోగ్యకరముగా ఉండదు. చెడ్డవాసన కలిగి చాలా అనారోగ్యకరముగా ఉంటుంది. ఈ అనారోగ్యకరమైనటువంటి గంజికేంద్రాలు మాత్రము కొద్ది కన్పడుతున్నాయి గాని ఇవికూడా ప్రజలు ఆరోగ్యవంతముగా ఉండాలనే భావనకలిగి సరియైన గంజి వేసేటట్లు కన్పడలేదు. ఇటువంటి కరువుకాటకాలకు ఉదయగిరి తాలూకాలో ఉన్న దాదాపు 15 వేలమంది గురి అగుచున్నారు. ప్రజలు ఈవిధముగా బాధపడుతున్నప్పుడు ఈ రోజు ప్రభుత్వమువారు సక్రమమైన ఒక ప్రణాళిక తయారుచేసి బీదప్రజానీకాన్ని ఈ కరువునుండి రక్షించలేకపోవడం చాలా శోచనీయమైన విషయము. ఉదయగిరి తాలూకా చాలా మెట్టతాలూకా. ఈ తాలూకాలో సుమారు 12 వందల ఎక

7th July 1952] [Sri K. Ramiah Choudary]

రాల మాగాణిభూమి ఉన్నది. అక్కడ ఉన్నటువంటి 1 లక్ష 32 వేల జనాభా ఈ భూమిపైన ఆధారపడి బ్రతుకవలసిఉంటుంది. ఈనాడు దేశానికి స్వాతంత్ర్యము వచ్చినగూడా ప్రభుత్వము ప్రజలయొక్క కష్టాలను గమనించకుండాపోవడం అంటే ఈ కాంగ్రెస్ పరిపాలనకు ముందున్న బ్రిటిష్ పరిపాలనకు అట్టే తేడాకన్పడదు.

"ఈ కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తరువాత వారు ఈ మెట్టతాలూకాకు మేలుచేసిందల్లా 2½ లక్షలు ఖర్చుచేసి ఒక చెరువుదగ్గర ఆనకట్ట కట్టారు. దానివల్ల 150 ఎకరాలు మాత్రము సాగుకువస్తుంది. తరువాత ఈ 5 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ఈ తాలూకాలో ఒక కొత్త పోస్టుఆఫీసు నిర్మించారు. మెట్టప్రాంతమైన ఈ తాలూకాలోని నీటి సదుపాయాలు లేక ప్రజలు ఈమాదిరి కరువు కాటకాలకు గురిఅయి అవస్థపడుచుండగా, అయిదుసంవత్సరములనుండి పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వము ఈ కష్టాలను తొలగించేందుకని ఏ ప్రాజెక్టులుగాని మరి ఏ ఇర్రిగేషన్ స్కీములుగాని, ఇతర నీటి సదుపాయములు గాని కలుగజేయలేదు. ఉదయగిరి తాలూకాలో ఒక 3½ లక్షలు ఖర్చుపెట్టి ఒక ఆనకట్ట మరికొన్ని కొత్త పోస్టుఆఫీసు నిర్మించింది తప్ప వీరుచేసింది ఏమిలేదు ఈ ఆనకట్టవల్ల 150 ఎకరాలు మాత్రమే సాగుఅవుతుంది. అదికూడ ఇటీవల వరదలవల్ల తెగి, పంటపాడుచేసి సముద్రపు పాలుచేయుటకు దోహదము చేశారు. ఇంకొక విషయం ఏమంటే ఉదయగిరి తాలూకాలో మర్రిపల్లివాగు ఉన్నది. దీని విషయంగురించి ప్రభుత్వానికి తంతులు ఇచ్చాము. ప్రధానమంత్రికికూడా తంతులు ఇచ్చాము. ఈ వాగు ప్రవాహము అక్కడ ఉన్నటువంటి తోట భూములను ముంచివేయుచున్నది. మాకు ఏమి ఆనకట్టలు, ఇతర నీటి సదుపాయములు లేకపోగా, మాకు ఈ వాగువల్ల తోట భూములు నాశనముకాకుండా దానికి మోటుకొండల దగ్గర ఆనకట్ట కట్టిన మంచిది. రైతులకు ఏ సౌకర్యములు కలుగజేయకుండా ఈవిధంగా వారిని నిర్లక్ష్యము చేస్తున్నందువల్లనే రైతులు ఈనాడు ప్రభుత్వాన్ని తిరస్కరించి తిరగబడడానికి సాహసిస్తున్నారు. కనుక రైతులను తృప్తిపరచవలెనంటే, వారికష్టాలను గమనించి వారికి తగిన చేయూతనిచ్చి వారి కోర్కెలను తీర్చవలెనంటే, ఈ బడ్జెటులో సూచించబడిన అధిక పన్నులను తొలగించి వారికి తగిన వసతులు కల్పించవలెనని మనవిచేస్తున్నాను.

"మరొక విచారకరమైన విషయమేమంటే, పల్లెటూళ్లలో అయితే ప్రజలకు కూడుగుడ్డకు మాత్రము అవస్థపడుతూయుంటే, ఇక్కడ మద్రాసు పట్టణములో చూచినట్లయితే అనేకమంది బీద ప్రజానీకము ఉండుటకు ఇల్లుగాని మరి ఏ ఇతర నివాస ఆధారములేకుండా ఉంటున్నారు. బక్కింగ్‌హామ్ కంపెనీదగ్గర చూచినట్లయితే ఎన్నో కుటుంబాలు పొట్టకూటికై నానావస్థలు పడుతూ రోడ్లప్రక్కన ఏలాటి నివాసము లేకుండా ఆకాశమే ఒక ఇల్లుగా జీవితాన్ని సాగిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాతకూడా చాలామంది ప్రజలకు ఉండటానికి ఇల్లువాకిలి లేకుండా ఉండే పరిస్థితిని చూడవలసిన పరిస్థితి ఏర్పడినది. అంటే ప్రభుత్వ విధానము ఏరీతిగా ఉందో ఆలోచించుకోవచ్చు. ప్రజాప్రతినిధులమైన మనము ప్రజల విశ్వాసాన్ని చూరగొని మీ కోర్కెలను నెరవేరుస్తాము, మిమ్ములను కరువుబాధలనుండి రక్షిస్తాము అని వాగ్దానాలు చేసినటువంటివారము, ఈనాడు వారికి ఏమి మేలుచేయకపోవడం, వారి కనీస అవసరములైన కూడు, గుడ్డ, నివాస వసతులు వారికి కలుగజేయకపోవడం అంటే చాలా శోచనీయంగా ఉంది. ఇచ్చట సభ్యులందరికి తెలిసినట్లుగా ఈ అసెంబ్లీ చుట్టుప్రక్కల ఎంతమంది భిక్షగాళ్లను రోజంతా చూస్తున్నాము, ఒక అణా ఇవ్వండి, ఒక కాలణా ఇవ్వండి అని బ్రతిమాలుతూంటారో అందరికి తెలిసియే యున్నది. నిజంగా ఇవన్నీ చూస్తూ ఊరకుంటున్నటువంటి మనము ప్రజాప్రతినిధులమేనా అని అడుగు

[Sri K. Ramiah Choudary] [7th July 1952

చున్నాను ? ప్రజలు ఎట్లయినా పాడైపోనీ మనము మాత్రము సుఖంగా ఈ సభలో ఇష్టమువచ్చినట్లు చర్చలు జరుపుకొంటూ రోజుకు 12-8-0 రూపాయలు బత్తాను నెలకు రు. 150 లు జీతము తీసుకొంటూ ఉండడానికేనా మనము ఇక్కడికి వచ్చినది? ఇదంతా చూస్తే స్వతంత్రము వచ్చిందంటే అసెంబ్లీ సభ్యులకే వచ్చినట్టున్నది గాని పల్లె ప్రజానీకానికి గాని, కూలీలకుగాని, హరిజనులకుగాని ఏమాత్రము రాలేదు. వారు బ్రతకడానికి అవకాశములేకుండా వున్నది. దేశానికి వెన్నెముక అయినటువంటి ఈ రైతాంగానికి, బీద ప్రజానీకానికి ఏలాటి ఉపకారము చేయకుండా మనము మాత్రము రోజుకు రు. 12-8-0 బత్తాను, నెలకు రు. 150-0-0 లు జీతము తీసుకొంటూ ఈ గవర్నమెంటు హౌస్‌లో సుఖంగా ఉండడమేనా మన కర్తవ్యము? అనేక మంది ప్రజలు వారి కనీస అవసరాలైనటువంటి తిండి, గుడ్డ దొరకక గ్రామాలువిడిచి వలసపోతూంటే వారికి ఈ ప్రభుత్వము ఏమి సహాయము చేయలేకుండా ఉన్నది. ఒక కాంగ్రెసు అభ్యర్థి 'మేము ఈ బడ్జెటును సపోర్టు చేస్తున్నామ'ని చెప్పారు. కాని దీనిని ఎవరు సపోర్టుచేయడంలేదు. వ్యతిరేక పార్టీవారే కాకుండా కాంగ్రెసువారు కొంతమంది దీనిని వ్యతిరేకించుచున్నారు. ప్రభుత్వము ప్రతిపాదించిన బడ్జెటును యథాతథంగా ఆమోదించడానికేనా మనము ఇక్కడకు వచ్చినది? ప్రజల కష్టాలను ప్రభుత్వానికి నచ్చచెప్పి, వారి కష్టాలను తొలగించి వారికి తగిన సౌకర్యాలు కలుగజేయడం మన విద్యుక్తధర్మము.

11-15 a.m. "తరువాత, మద్యపాన నిషేధము గురించి కొంత మనవిచేస్తాను. మద్యపాన నిషేధము కొరకు ఒక చట్టముచేసి ఆవిధంగా ప్రజలను బలవంతంగా మద్యపానమునుండి నిషేధించడం ఎప్పటికి కూడా జయప్రదం కాజాలదు. ప్రజలు నిజంగా ఈ మద్యపానము చాలా తప్పు అని వారు తెలుసుకొనేటటువంటి పరిస్థితులు కలుగజేయుట సరియైన పద్ధతిగాని బలవంతముతో ప్రయోజనముండదు. ప్రజలు ఈ మద్యపానము తప్పు అని గ్రహించుకొనుటకు వారికి సరియైన విద్య నిచ్చే ఏర్పాట్లు చేయవలసి యుంటుంది. అప్పుడు వారికి జ్ఞానమువచ్చి మద్యపానాన్ని వారంతకువారే విడిచిపెట్టగలరు. ఆవిధంగా సంఘములో ఈ మార్పు రావలసియుంటుంది. సంఘములో ఇది తప్పు అని గుర్తించిననాడే ప్రజలలో నిజమైన మార్పు వచ్చి దీనిని నిషేధించగలరు. అంతేకాని ఒక చట్టముచేసి దానిని ప్రజలమీదరుద్ది వారిని బలవంతపెట్టడం ఏమిలాభము లేదు. ప్రభుత్వము ఇప్పుడు మద్యపాననిషేధ చట్టాని అమలుజరిపినా కూడా పల్లెలలో త్రాగనివారు ఎవరున్నారని నేను అడుగుచున్నాను. అంతేకాకుండా ఈ నిషేధం వల్ల అనారోగ్యకరమైనటువంటి దొంగసారాయి చేసి ప్రజలు నానా రోగాలకు గురిఅగుచున్నారో ఇక్కడ ఉన్నటువంటి పట్టణవాసులకు తెలియదుగాని మాకు, పల్లెలలో నివసించువారికి బాగా తెలుసును. కనుక ఈ మద్యపాన విషయాన్ని ప్రజలకు విచ్చలవిడిగా విడిచిపెట్టి ఆరోగ్యకరమైనటువంటి సారాయిని త్రాగనిస్తారని కోరుతూ విరమిస్తున్నాను."

DEPUTY SPEAKER :—" I find from the lists submitted by the whips of parties that there are a number of speakers. It is not possible for them all to get a chance, within the time prescribed. I should like therefore to reduce the time-limit for each speaker from 20 to 10 minutes."

* SRI T. VISWANATHAM :—" May I submit, Sir, that there are three more days during which the general discussion is expected to last, i.e., till 1-30 p.m. on the 10th instant. If it cannot be

7th July 1952] [Sri T. Viswanatham]

managed on the 9th, then the Chair can think of reducing the time-limit. You may allow the speakers to go on as at present, to-day and tomorrow, so that on the 9th and 10th if there are many more speakers whom you cannot accommodate, the time-limit may be reduced.''

DEPUTY SPEAKER :—'' But I find from the lists of speakers submitted by the whips of parties that there are about 30 speakers for to-day, and it will not be possible to finish the list. Yesterday, also there were about 30 speakers, and it was not possible to give every one of them a chance to speak. I would suggest to the hon. the Leader of the Opposition to consider the matter and see whether the time-limit could not be restricted to 10 minutes.''

SRI T. VISWANATHAM :—'' May I suggest with your permission, Sir, that if you cannot accommodate us, at least it can be reduced to 15 minutes, and not 10 minutes.''

DEPUTY SPEAKER :—'' I accept the suggestion of the hon. the Leader of the Opposition and fix 15 minutes for each speaker.''

* SRI THINAKARASWAMI THEVAR :—'' Mr. Speaker Sir, I support the Budget. Before I come to the subject proper, I have to say a few words about the constituency to which I belong. Probably many of you will be astonished to hear that I belong to a tribe called the Criminal Tribe—not now but a few years ago. From the year 1911 for a period of 30 to 35 years a population of 10 lakhs of Kallars had been registered under the Criminal Tribes Act and under the enforcement of that Act they suffered a good deal. During all these years, these 10 lakhs of Kallars were crushed by the rules and regulations under the Criminal Tribes Act. I may say that I need not be a thief to be called a criminal, but because by birth I am born in that community, I am a criminal and whoever is born in that community is a criminal. Is it justice, I ask, to call a man criminal just because he is born in that community? It was a most unjust Act. I am, of course, proud to say that an Act which had been in existence for the last 30 or 35 years, has at last been repealed by our Congress Government.

'' Now, as regards the Act itself, I have to say a word. Very many friends have been talking about poverty and famine. If hon. Members pay a visit to my area, they will know what poverty really means. I can say that in the whole of the southern districts you cannot see such a poverty-stricken area as the constituency to which I belong. The Kallars belong to an ancient martial class and they have been so for many years, but they were smashed by the Criminal Tribes Act. Not only that, from time immemorial the area has been poverty-stricken and as I said, you cannot see such a poverty-stricken area in the whole of South India. Though the Kallars are well-built, strong and active people and can work for even twelve hours a day, still they are not able to earn their livelihood, because of the poverty-stricken area. I can also say they are a brilliant type of people, honest and brave, but still they are not able to earn their living. Of course, they are all farmers owning small extents

[Sri Thinakaraswami Thevar] [7th July 1952

of land each, but due to continuous failure of monsoon and the consequent failure of crop, the sufferings of the people there are untold and unrepresentable.

"As regards the uplift of this community, the Government no doubt started a department called the Kallar Reclamation department, and that is now under the management of the Harijan Welfare Department. In spite of the existence of this department for several years past, out of a population of 10 lakhs of Kallars, very few of them are educated, and in fact, almost all of them are illiterate and unemployed. In spite of the enormous effort put in by the Government and the enormous amount of money spent by the Government during all these thirty years or so, there are only a handful of graduates in that community and the worst of it is even this handful of graduates are left unemployed and there is not even a few in the gazetted ranks. Some time ago the department opened some industrial centres to help these people, and carpentry was one of the subjects taught there. The unemployed agricultural labourers took to carpentry; some of them worked in the brass section and some others in the weaving section. In these three centres very many Kallar labourers were employed for the last so many years, but all of a sudden the Government abolished all these industrial centres, and the result is unemployment of the Kallars especially in the area concerned. How is the unemployment problem to be solved? We have been agitating and representing to the Government that something should be done to relieve unemployment, by giving irrigational facilities particularly by diverting the waters of the Periyar to Tirumangalam taluk so that the Kallars of the taluk may be benefited. As a matter of fact, so far as Kallar reclamation is concerned, it is the Kallars that have been agitating for the Periyar scheme for the last so many years. I may say that the Hydro-Electric Scheme of Periyar is an ancient scheme so far as Tamil Nad is concerned. Unless the waters of the Periyar are diverted to this area, you cannot solve the poverty problem of the people so far as this area is concerned. As regards the scheme itself, it has been long pending with the Government and in fact, I myself led a deputation several times to the Government of Madras and three times to the previous Congress Government. In case the scheme is put into operation, certainly it will help Kallar Reclamation and I may also venture to say that if that is done even the Kallar Reclamation department can be abolished in course of time and thus much expenditure can be saved to the Government. I refer to the Periyar Hydro-Electric Scheme, and if that is put into execution, about 20,000 acres of land could be brought under cultivation and almost all the poor peasants in the Kallar area would be helped in this way. In this connection, I may also say that the Kallars are ready to help in the matter of labour and I can give a guarantee to the Government that I am prepared to see that as many as one lakh of the Kallar people are made available for digging the canal free of cost. Even in regard to betterment contribution, if we are asked to give that we are also prepared to do so, provided the Government come forward to give us facilities through land mortgage banks or co-operative societies. In this respect we are

7th July 1952] [Sri Thinakaraswami Thevar]

prepared to act up to the suggestions of the Government. The scheme has been finally investigated and sent up to the Planning Commission. It is now in the hands of the Planning Commission. I request the Govenrment to take some special interest and see that the scheme is executed as early as possible in order to remove the sufferings of ten lakhs of Kallars who have been groaning under the weight of poverty for the past thirty years. 11-30 a.m.

"The administration of the Kallar Reclamation Scheme is entrusted to the Harijan Welfare Department. Out of the 10 lakhs of Kallar population, very few are studying. The Kallar students require not less than half a dozen boarding homes. Now there is only one boarding home for them in Usilampatti. I hear that there is correspondence going on for the abolition of even that one boarding home. Its abolition will ruin the Kailar community.

"In former years, Kallar students studying in missionary boarding schools were given stipends and scholarships. The managements have cut down the allotment of funds by about 50 per cent and very few Kallar students are given the concessions now.

"Though there are 10 lakhs of Kallars, there are only very few graduates among them in spite of the enormous sum spent by the Government for the last thirty years on Kallar uplift. Not one of those graduates is yet in the gazetted rank.

"Till the year 1935, the Kallar community was given preferential treatment in the matter of recruitment to Government services. Subsequently, the preferential treatment was given up and the Kallars were clubbed under the category of Backward Non-Brahmin Hindus. It is not easy for the Kallars to compete successfully with the Backward Non-Brahmin Hindus. As there are very few educated Kallars, they cannot prosper unless some preference is shown to them in the matter of recruitment to Government services.

"Sir, there is a river Kallar in the Western Ghats. If an anicut is built and the waters of that river are diverted to irrigate portions of the Madurai and Ramanathapuram districts, it will be a great boon to the ryots of those districts who will be benefited."

DEPUTY SPEAKER :—"The hon. Member has one more minute."

* Sri THINAKARASWAMI THEVAR :—"Almost all the Kallars are agriculturists. Every one is a peasant and holds some landed property. He works hard on the land and yet he is unable to earn enough to eke out his livelihood. In Usilampatti there is a concentration of Kallar population. Extension of electricity for agricultural purposes is a great need in the area. The area should be given preference in the matter of supply of electricity, as after all electricity is asked for agricultural purposes and not for any luxurious purpose. Extension of electricity will be a great boon to the area and will help the Kallars to improve their agriculture."

Sri E. L. RAGHAVA MUDALIYAR :—"Deputy Speaker, Sir, I rise to record my disapproval of certain proposals in the budget presented by the Hon. Finance Minister. My serious objection

[Sri E. L. Raghava Mudaliyar] [7th July 1952

